



వసతి గృహాలకు వంట సామగ్రిని అందజేస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు

తాగునీటి కొరత రానీయొద్దు

రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఇందిరమ్మ ఇళ్లకు అర్హులనే ఎంపిక చేయాలి
- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): జిల్లాలో తాగునీటి కొరత లేకుండా, సమృద్ధిగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్పీకర్‌తో పాటు ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజా అవసరాలకు సరిపడా నీటి సరఫరా చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా అందించే ఓహెచ్‌ఆర్ నీటి ట్యాంకులను నిత్యం శుభ్రం చేస్తూ నాణ్యమైన నీటిని సరఫరా చేయాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల కోసం దరఖాస్తులు చేసుకున్న రైతులకు ఇబ్బంది లేకుండా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ద్వారా వచ్చిన జాబితాను పరిగణనలో తీసుకొని ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు దృష్టికి వచ్చిన అర్హులైన లబ్ధిదారులనే ఎంపిక చేయాలన్నారు. అలాగే సన్న ధాన్యం పండించేందుకు రైతులను ప్రోత్సహించాలన్నారు. అకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగిన రైతులకు నష్ట పరిహారాన్ని అందించి ఆదుకోవాలని ఆదేశించారు. అలాగే చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అదే విధంగా ఇప్పటికే మంజూరైన రహదారుల నిర్మాణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను స్పీకర్ సూచించారు. సమావేశంలో సంక్షేమ వసతి గృహాల్లో కల్పించిన మౌలిక సదుపాయలు, పేయింటింగ్ వేసిన దృశ్యాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా డీఎస్‌డబ్ల్యూవో మల్లేశం వివరించారు. తదనంతరం సంక్షేమ వసతి గృహాలకు స్పీకర్ చేతుల మీదుగా వంట సామగ్రిని అందజేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సుధీర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్ ప్రతినిధి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా పాఠశాల విద్యాశాఖలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు మండల , జిల్లా స్థాయిలలో శిక్షణ ఇవ్వడానికి సబ్జెక్ట్ రిసోర్స్ పర్సన్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో విజయకుమారి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత గల ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. అభ్యర్థులు అకడమిక్ నేపథ్యంలో ప్రాధాన్యంగా సంబంధిత సబ్జెక్ట్‌లో పీజీ ఉండాలన్నారు. అలాగే వృత్తిపరమైన అనుభవం, సామర్థ్య నిర్మాణ సెషన్లను నిర్వహించడంలో అనుభవం ఉండాలన్నారు. ప్రధానోపాధ్యాయులు హై స్కూల్ టీచర్ ట్రైనింగ్, సంబంధిత సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్‌లు, ఎల్ఎఫ్ఎల్ శిక్షణ హెడ్మాస్టర్లు, ఎస్ఏలు, ఎస్జీటీలు తమ దరఖాస్తులను 24 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు డీఈవో కార్యాలయంలో సమర్పించాలన్నారు.

ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఎప్పటి మాదిరిగానే ఈసారి కూడా అమ్మాయిలే అగ్రస్థానంలో నిలిచారు. మంగళవారం వెలువడిన ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లోనూ వారు తమ సత్తా చాటుకున్నారు. గత రెండేళ్లతో పోల్చుకుంటే ఈ ఏడాది ఇంటర్ పరీక్షా ఫలితాలు మెరుగయ్యాయి. గత సంవత్సరం ద్వితీయ సంవత్సరం జనరల్ ఫలితాల్లో 61.42 శాతం ఉత్తీర్ణతతో 27వ స్థానంలో నిలిస్తే.. ఈ ఏడాది 67.29 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 24వ స్థానంలో నిలిచింది. గత ఏడాది ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 52.11 శాతం ఉత్తీర్ణతతో 22వ స్థానంలో నిలువగా, ఈ ఏడాది 59.52 శాతం ఉత్తీర్ణతతో 16వ స్థానంలో నిలిచింది. అలాగే 77.54 శాతం ఉత్తీర్ణత సాధించి మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా రెండో స్థానంలో నిలిచింది.



బాలికలు భళా!

ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలు అదుర్స్

- వికారాబాద్‌లో గత రెండేళ్ల కన్నా పెరిగిన ఉత్తీర్ణత
- సెకండియర్ 73.32, ఫస్టియర్ 66.94 శాతం
- ఒకేషనల్ కోర్సుల్లోనూ వారిదే హవా
- 78.07శాతం ఉత్తీర్ణతతో రెండో స్థానంలో 'మేడ్చల్'
- 24వ ర్యాంక్ సాధించిన వికారాబాద్ జిల్లా
- మే 22 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

వికారాబాద్/మేడ్చల్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వికారాబాద్ జిల్లాలో జనరల్ విభాగంలో ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 67.29 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా రాష్ట్రంలో 24వ స్థానంలో నిలువగా, ప్రథమ సంవత్సరం పరీక్షల్లో 59.52 శాతం ఉత్తీర్ణతతో 16వ స్థానంలో నిలిచింది. ఒకేషనల్ విభాగంలో ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 72.42 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 17వ స్థానంలో నిలువగా, ప్రథమ సంవత్సరంలో 68.98 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 5,589 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 3,761 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ పరీక్షలకు 2,478 మంది బాలురు హాజరైతే వారిలో 1,480 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 3,111 మంది హాజరు

మిగతా 8వ పేజీలో...

వికారాబాద్ జిల్లా

ప్రథమ సంవత్సరం	జనరల్	ఒకేషనల్
పరీక్షకు హాజరైన విద్యార్థులు	6418	1496
ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు	3820	1032
ఉత్తీర్ణత శాతం	59.52	68.98
ద్వితీయ సంవత్సరం		
పరీక్షకు హాజరైన విద్యార్థులు	5,589	1,200
ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు	3761	869
ఉత్తీర్ణత శాతం	67.29	72.42

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

ప్రథమ సంవత్సరం	జనరల్	ఒకేషనల్
పరీక్షకు హాజరైన విద్యార్థులు	67,266	1,384
ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు	52,190	813
ఉత్తీర్ణత శాతం	77.59	58.74
ద్వితీయ సంవత్సరం		
పరీక్షకు హాజరైన విద్యార్థులు	61,505	1,034
ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు	48,022	704
ఉత్తీర్ణత శాతం	78.07	68.09



సాయితన్మయి
బైపీసీ సెకండియర్
994/1000
పరిగి



శ్రుతికారెడ్డి
ఎంపీసీ సెకండియర్
989/1000
వికారాబాద్



జోగు భార్గవి
బైపీసీ ఫస్టియర్
438/440
తాండూరు



శ్రుతి
బైపీసీ సెకండియర్
990/470
కీసర



జీ.సింధు
ఎంపీసీ సెకండియర్
987/1000
ఘట్‌కేసర్



నజియా
ఎంపీసీ ఫస్టియర్
461/470
ఘట్‌కేసర్

సూర్యప్రతాపం!

ఉమ్మడి జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు



నిర్మానుష్యంగా తాండూరు ఇందిరా చౌక్



- వడగాలులతో జనజీవనం అస్తవ్యస్తం
- వికారాబాద్ జిల్లాలో అత్యధికంగా 42.7 డిగ్రీలు
- పగలు ఉక్కబోతలతో సతమతం
- మరో 3 రోజులూ పెరగనున్న ఉష్ణోగ్రతలు
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఆరెంజ్ అలర్ట్

గత రెండు రోజుల ఉష్ణోగ్రతలు (సెంటీగ్రేడ్‌లలో)

జిల్లా	సోమ	మంగళవారం
రంగారెడ్డి	41.9	42.1
వికారాబాద్	41.2	42.7
మేడ్చల్	42.4	41.7

ఉమ్మడి జిల్లాలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. వరుసగా రెండో రోజు కూడా పలు చోట్ల 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం నుంచే భానుడు సెగలు కక్కుతుండడంతో 11 గంటలకే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుకుంటున్నాయి. దీంతో జనం రోడ్లమీదకు వచ్చేందుకు జంకుతున్నారు. మధ్యాహ్నం రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడంతో భవన కార్మికులు, ఉపాధి కూలీలు పనులకు వెళ్లేందుకు సైతం వెనకాడుతున్నారు. మండుతున్న ఎండలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం వేళలో పాఠశాలలకు వస్తున్నా.. మధ్యాహ్నం పాఠశాల నుంచి ఇళ్లకు వెళ్లే సమయంలో మండుతున్న ఎండల బారిన పడుతున్నారు.

వికారాబాద్/మేడ్చల్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఈ సీజన్‌లో ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లో సోమ, మంగళవారాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వికారాబాద్ జిల్లాలో మంగళవారం అత్యధికంగా 42.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే రంగారెడ్డి జిల్లాలో 42.1 డిగ్రీలు, మేడ్చల్ జిల్లాలో 41.7 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రంగారెడ్డి జిల్లా గండిపేట, షాబాద్, అబ్దుల్లాపూర్‌మెట్, మహేశ్వరం, మొయినాబాద్, శంకరపల్లి మండలాల్లో 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే వికారాబాద్ జిల్లాలోని బంట్వారం, దుద్యాల, కొడంగల్,

మిగతా 7వ పేజీలో...

సమస్యల పరిష్కారానికే భూ భారతి

- నూతన చట్టంపై అపోహలు వద్దు
- మేడ్చల్-మల్కాజిగి కలెక్టర్ గౌతమ్



వినతి పత్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్

శామీర్‌పేట, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): రైతుల భూ సమస్యలను పరిష్కరించి మేలు చేసేందుకే ప్రభుత్వం రైతుల చట్టంగా భూ భారతి చట్టాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ గౌతమ్ అన్నారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంటలోని మొగుళ్ల వెంకట్ రెడ్డి ఫంక్షన్‌హాల్లో జరిగిన నూతన చట్టం అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో గ్రామాల్లో గ్రామ పరిపాలనాధికారులను నియమించి రైతుల భూమి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తుందన్నారు. ఈ కొత్త చట్టంపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. సమస్యలుంటే అధికారులతో మాట్లాడలన్నారు. గత ధరణి వల్ల పీవోబీ సమస్యలు చాలా ఉన్నాయని, కొత్త చట్టంలో వాటిని రద్దు చేసే అధికారాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఏటా డిసెంబర్ 31న ఆ సంవత్సరంలో జరిగిన భూముల రికార్డులను మార్పులు, చేర్పుల కాపీలను పంచాయతీ నోటీస్ బోర్డులో ప్రదర్శిస్తారన్నారు.

అధికారులపై పెరిగిన బాధ్యత

అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ భూ భారతి ద్వారా రెవెన్యూ అధికారులపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ అధికారులకు ధరణిలో లేని అధికారులు భూ భారతిలో ఉన్నాయన్నారు. సదసుల్లో తహసీల్దార్ యాదగిరిరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింలుయాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్, కాంగ్రెస్ నేతలు వజ్రేశ్‌యాదవ్, సింగిరెడ్డి హరివర్దన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా ఈ సదస్సులో రైతులడిగిన సందేహాలను కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్డీవో నివృవత్తి చేశారు.

సర్వేకు అడ్డుపడుతున్న తహసీల్దార్

- కలెక్టరేట్ ఎదుట రాంపల్లిదాయర రైతుల ఆందోళన



కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

మేడ్చల్ ప్రతినిధి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): తమ పట్టా భూములను సర్వే చేయించుకుని హద్దులు ఏర్పాటు చేసుకుందామనుకుంటే కీసర తహసీల్దార్ అడ్డుపడి హద్దు రాళ్లను తొలగించారని నాగారం మున్సిపల్ రాంపల్లిదాయరకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రైతులు మంగళవారం కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించి తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సర్వే నంబర్ 617లో పది మంది రైతులకు 13.02 ఎకరాల పట్టా భూమి ఉంది. పక్కనే 618లో ప్రభుత్వ భూమి ఉందని రెండు సర్వే నంబర్ల మధ్య సర్వే చేసి హద్దు రాళ్ల ఏర్పాటు చేయాలని తాము దరఖాస్తు చేసుకున్నాం. అధికారులు భూమి సర్వే చేసి హద్దు రాళ్లను ఏర్పాటు చేయగా, కీసర తహసీల్దార్ అశోక్‌కుమార్ సర్వే అధికారులు ఏర్పాటు చేసిన హద్దు రాళ్లను కూల్చివేయించారని రైతులు ఆరోపించారు. కలెక్టర్ జోక్యం చేసుకుని న్యాయం చేయాలని రైతులు కోరారు. ఈ విషయంపై తహసీల్దార్ అశోక్ కుమార్‌ను వివరణ కోరగా ఎదుటి పక్షం రైతుల నుంచి ఫిర్యాదు రావడంతో హద్దురాళ్ల ఏర్పాటును నిలిపివేసినట్లు తెలిపారు. ఆందోళనలో రైతులు సుధాకర్‌రెడ్డి, ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, జి.వెంకట్‌రెడ్డి, ఆర్.రాజిరెడ్డి, కె.శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రామిడి సంజీవరెడ్డి, రమేష్‌చంద్రశేఖర్ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

పారదర్శకంగా అభివృద్ధి కార్యక్రమాలు

- 'భూ భారతి'పై అవగాహన కల్పించాలి
- వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులకు సూచించారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, ఉన్నతాధికారులతో కలిసి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, ఎల్ఆర్ఎస్‌పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, గృహశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా ముందుగా అతి పేద వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ కమిటీల సిఫార్సు జాబితాలను పరిగణనలోకి తీసుకొని ఎమ్మెల్యేల ఆమోదంతో లబ్దిదారుల ఎంపిక జరగాలన్నారు. భూముల రిజిస్ట్రేషన్, క్రమబద్ధీకరణ, రికార్డుల్లో మార్పులు చేర్పులు వంటి తదితర సేవలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఏప్రిల్ నెలాఖరు వరకు ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు అవకాశం ఉన్నందున ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సుధీర్, ఆర్డీవో వాసుచంద్ర, హౌసింగ్ ఈఈ కృష్ణయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

పౌష్టికాహారంతోనే పిల్లల్లో ఆరోగ్యం

మేడ్చల్‌టౌన్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లలు, తల్లులు ఆరోగ్యంగా ఉంటారని అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. మంగళవారం మేడ్చల్‌లో నిర్వహించినన పోషణ పక్వాడా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అంగనవాడీ టీచర్లనుద్దేశించి మాట్లాడుతూ. ప్రభుత్వం బాలింతలకు, పిల్లలకు అందజేస్తున్న పౌష్టికాహార సక్రమంగా అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ కాంతమ్మ పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు వైద్య శిబిరం

వికారాబాద్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి):వికారాబాద్ నియోజకవర్గం నుంచి హజ్ యాత్రకు వెళ్తున్న యాత్రికులకు వికారాబాద్‌లోని క్లబ్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం వైద్య శిబిరం, సన్మాన కార్యక్రమం, విధు కార్యక్రమాలను హజ్ కమిటీ సభ్యురాలు బేగం కుమారులు ఆసిఫ్, సల్మాన్ నిర్వహించారు. గ్రంథాలయ మాజీ చైర్మన్ హఫీజ్, మజీద్, ఉస్మాన్ 40మంది యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు. అయూబ్ అన్సారీ, సర్ఫ్రాజ్, వహీద్, అబ్బాస్, రమేష్, షరీఫ్, రామచంద్రారెడ్డి, మురళి, వేణుగోపాల్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. యాత్రికులకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

రోడ్డుపై పడిన చెట్ల తొలగింపు

బషీరాబాద్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): రెండురోజుల కిందట గాలివానకు బషీరాబాద్-తాండూరు రోడ్డుపై చెట్లు విరిగిపడ్డాయి. బషీరాబాద్ ఎస్ఐ పి.శంకర్ మంగళవారం నవాల్గ గేటు సమీపంలో రోడ్డుపై పడిన చెట్లను తొలగించారు. అలాగే ఆటువైపు వెళ్తున్న వాహనదారులు సైతం ఎస్ఐతో కలిసి చెట్లను తొలగించారు.

పార్కు స్థలం రక్షణకు చర్యలు

● కమిషనర్‌కు మున్సిపల్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

తాండూరు, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): తాండూరులో రూ.అరకోటి విలువైన పార్కు స్థలాన్ని కబ్జాకు చేసిన యత్నంపై ఆరా తీసి జాగ రక్షణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులు కమిషనర్‌ను ఆదేశించారు. 'పార్కు స్థలానికి ఎసరు' శీర్షికన ఈనెల 21న ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. దీంతో ఉన్నతాధికారులు స్పందించారు. స్థలాన్ని సర్వే చేయాలని మంగళవారం మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ విక్రంసింహారెడ్డి, టౌన్‌ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్ చైన్‌మెన్ కొడంగల్ రోడ్డులోని బాలాజీనగర్‌లో కబ్జాకు యత్నించిన స్థలం వద్దకు వెళ్లి సర్వే చేశారు. ప్రభుత్వ స్థలాన్ని కాపాడేందుకు చేపడుతున్న చర్యలు అభినందనీయం అని కాలనీవాసులు, మాజీ కౌన్సిలర్ అన్నారు.

పాత టైర్లు, ట్యూబుల వేలం

వికారాబాద్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): పోలీసు వాహనాల పాత టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు విడి భాగాల వేలాన్ని నిర్వహిస్తామని వికారాబాద్ ఎస్పీ కె.నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. పోలీసు శాఖ వాహనాలకు వాడేసిన పాత టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు, స్క్రాప్ వేలానికి నిర్ణయించామన్నారు. 26న ఉదయం 10గంటలకు పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో వేలం వేస్తామన్నారు. వేలంలో పాల్గొనే వారు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు హాజరుకావాలన్నారు. ఈ విషయంలో ఏదైనా సమాచారం కొరకు ఆర్ఐ అంజత్ పాషా సెల్ నం: 8712670028లో సంప్రదించాలని తెలిపారు.

బడిబాట కరపత్రం ఆవిష్కరణ


బడిబాట కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న డీఈవో రేణుకాదేవి, ఉపాధ్యాయులు

పూడూరు, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): కంకల్‌పాఠశాలలో 2025-26కుగాను బాడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం డీఈవో కార్యాలయంలో డీఈవో రేణుకాదేవి బడిబాట కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచేలా కృషిచేయాలని సూచించారు. బడిబాట కరపత్రాన్ని ముద్రించడం అభినందనీయమని దాతలు రాజు, సురేందర్‌లను డీఈవో అభినందించారు. టీచర్ ఈశ్వర్‌రావు మాట్లాడుతూ.. బడిబాటలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ఏఎంవో రాంమస్తా, తైలం రాజు, బి.సురేందర్, టీచర్లు నాయుడు, ఈశ్వర్, రాజన్ పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలించిన అధికారులు

పెద్దేముల్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): తట్టెపల్లిలో ఉపాధిహామీ పనులు, వాటి రికార్డులను మంగళవారం నేషనల్ లెవెల్ మానిటరింగ్(ఎన్ఎల్ఎం)టీం సభ్యులు పరిశీలించారు. పని ప్రదేశానికి వెళ్లి పనులు సక్రమంగా చేశారా? అని చూశారు. రికార్డులను తనిఖీ చేసి కూలీలతో మాట్లాడారు. రికార్డులను ఇంకా బాగా మెయింటెన్ చేయాలని సిబ్బందికి సూచించారు.

అంగన్‌వాడీ సెంటర్‌లో గ్రాడ్యుయేషన్ డే

తాండూరు, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): తాండూరు గాంధీనగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. చిన్నారులను గ్రాడ్యుయేట్స్‌గా తయారు చేశారు. సామాజిక వేత్త, సత్య సాయిట్రస్టు అధ్యక్షుడు జగదీశ్‌సింగ్ మాట్లాడుతూఅంగన్‌వాడీ సెంటర్‌లో గ్రాడ్యుయేషన్ డేను జరుపుకోవడం మంచి విషయమన్నారు. మాజీ కౌన్సిలర్ సంగీతఅజయ్‌సింగ్ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న అంగన్‌వాడీ టీచర్‌రాధను అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేశ్వరి, ఏఎన్ఎం శాంత, సుజాత, అనిత పాల్గొన్నారు.

రేపటి నుంచి లక్ష్మీనారసింహుడి బ్రహ్మోత్సవాలు

కీసర, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఈనెల 24వ తేదీ నుంచి 27 వరకు చీర్యాల్‌లక్ష్మీ నరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ మంగళవారం తెలిపారు. సీఐ శ్రీనివాస్ ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి సెలవుల దృష్ట్యా భారీగా భక్తులు వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదే భక్తులకు మజ్జిగ, మంచి నీరు, అన్నవితరణ కార్యక్రమాలు చేపడుతున్నట్టు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ మల్లారపు, సీఐ తెలిపారు.

25, 26 తేదీల్లో విశ్వవిశ్వానిలో జాతీయ సదస్సు

శామీర్‌పేట, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి):శామీర్‌పేట మండలం తూంకుంటలోని విశ్వవిశ్వాని కాలేజీలో ఈనెల 25, 26 తేదీల్లో జాతీయ సదస్సును నిర్వహిస్తామని కాలేజీ డైరెక్టర్ రామకృష్ణ మంగళవారం తెలిపారు. ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ ఐఈడీఎస్ రిటైర్డ్ అసిసెంట్ డైరెక్టర్ సుధీర్‌కుమార్, ఐసీఎస్ఎస్ఆర్-ఎస్ఆర్‌సీ డైరెక్టర్, ఓయూఎకనామిక్స్ ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డి వస్తారని తెలిపారు. 'అభివృద్ధి-సవాళ్లు, అవకాశాలు' అంశంపై సదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

22కెడియల్20: వార్షికోత్సవంలో మాట్లాడుతున్న రాజేశ్‌రెడ్డి

ఘనంగా పాఠశాలల వార్షికోత్సవం

కొడంగల్/దుద్యాల, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): కొడంగల్‌లోని నవీన ఆదర్శ పాఠశాలలో మంగళవారం 38వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందారం ప్రశాంత్, మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి హాజరై మాట్లాడారు. శీలాదేవి, రాములు, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, కవి, రచయిత వెంకటయ్య, అఖిల్, డి.వెంకటయ్య ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్, పాల్గొన్నారు. చిలుముల్‌మైలారం పాఠశాలలో వార్షికోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు విజయరామారావు, రాంరెడ్డి, హరిలాల్, వేణుగోపాల్, వెంకటయ్య, నర్సిరెడ్డి, టీచర్లు వెంకటయ్య రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.



ధరిత్రి దినోత్సవం

నాగారం మునిసిపాలిటీ పరిధి రాంపల్లి దాయరలోగల జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఉపాధ్యాయులు బాలలకుసూచించారు.

- కీసర, ఏప్రిల్22 (ఆంధ్రజ్యోతి)

బడిలో కిచెన్ గార్డెన్

● తాజా కూరగాయలతో విద్యార్థులకు వంటకాలు



పాలకూరను కోస్తున్న ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు

బషీరాబాద్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ప్రకృతి సిద్ధంగా ఎటువంటి రసాయన ఎరువులు వాడకుండా కిచెన్ గార్డెన్ పెంపకంతో కల్తీ లేని స్వచ్ఛమైన కూరగాయలు పండిస్తూ విద్యార్థులకు వండి పెడుతోంది బషీరాబాద్ జెడ్పీ ఉన్నత పాఠశాల(బాలికలు) ఉపాధ్యాయుల బృందం. ఇందుకు జీహెచ్ఎం హీర్యానాయక్ ప్రత్యేక చొరవ తీసుకుని ఉపాధ్యాయ బృందంతో కలిసి పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయించాడు. ఇందుకు అవసరమైన మట్టిని తెప్పించి, పశువుల ఎరువును కలిపి కూరగాయల విత్తనాలు నాటించారు. వంకాయ, పాలకూర, మెంతికూర, టమాట, కొత్తిమీర వంటివి సాగు చేస్తూ ఈ తోటను నిత్యం పర్యవేక్షిస్తున్నారు. ప్రతి రోజు ఇక్కడా తాజాగా పండిన ఏదో ఒక కూరగాయను ఉపాధ్యాయులు స్వయంగా కోసి విద్యార్థులకు వండి వడ్డిస్తున్నారు. పాఠ్యాంశాలే కాకుండా కిచెన్ గార్డెన్‌లోకి విద్యార్థులను తీసుకెళ్లి స్వయంగా సాగు తీరును చూపిస్తూ ఇక్కడి ఉపాధ్యాయులు పలువురికి ఆదర్శంగా నిలిస్తున్నారు.

సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి

● బీసీ గురుకుల కళాశాలల కార్యదర్శి అలుగు వర్షిణి



విద్యార్థులతో మాట్లాడుతున్న వర్షిణి

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల కార్యదర్శి అలుగు వర్షిణి తెలిపారు. ఘట్‌కేసర్ పరిధి ఎదులాబాద్‌లోని ఉప్పల్ ఫైన్ ఆర్ట్స్ గురుకుల పాఠశాలలో మంగళవారం ఆమె సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ క్యాంప్ మే 6వరకు కొనసాగుతుందన్నారు. చేరియల్ పెయింటింగ్, మట్టితో కుండలు తయారీ, కార్టూన్స్ పెయింటింగ్, క్యారికేచర్స్, జర్నలిజం, చేతిరాత నైపుణ్యాలు, నేచర్ థండర్స్, ఫొటోగ్రఫీ, డ్రాయింగ్, జంబారా ఎంబ్రాయిడరి తదితర అంశాల్లో శిక్షణ ఇస్తామన్నారు. బాలబాలికలకు వసతి, భోజనం అందిస్తామన్నారు. 1,200 మంది విద్యార్థులు క్యాంప్‌లో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో గురుకుల కళాశాలల అదనపు కార్యదర్శి సత్రునాయక్, జోనల్ ఆఫీసర్ నిర్మల, రజిని, డీసీవో వేణుగోపాల్, ప్రిన్సిపాళ్లు రాము, వెంకటేశ్ టీచర్లు పాల్గొన్నారు.

బడుగువర్గాల సంక్షేమమే లక్ష్యం

● షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొందుర్గు సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

చౌదరిగూడ, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం కొందుర్గులో జైభీమ్, జైబాపు, జైసంవిధాన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మండల కేంద్రంలోని చౌరస్తాలో గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా అంబేడ్కర్‌ను అవమానించారని గుర్తుచేశారు. అంతకుముందు శ్రీరంగాపూర్ వద్ద షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ సభ్యుడు సయ్యద్ సాదిక్ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, షాద్‌నగర్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రజిత, వజ్రమ్మ, పురుషోత్తం రెడ్డి, నరేందర్, గోవర్ధన్‌గౌడ్, మల్లేష్ గౌడ్, జీబీ కృష్ణ, పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి



మాట్లాడుతున్న రామ్మోహన్‌రావు

ఆమనగల్లు, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి కార్మికులు సంఘటితంగా ముందుకు సాగాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రామ్మోహన్ రావు, తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గ్యార పాండులు పిలుపునిచ్చారు. మేడేను పండుగలా జరుపుకోవాలని అన్నారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం సీఐటీయూ సమావేశం నిర్వహించారు. ఆమనగల్లు ఏరియా కన్వీనర్ పెంటయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి రామ్మోహన్ రావు, పాండులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మేడే ఉత్సవాల నిర్వాహణ, మే 20న నిర్వహించే దేశవ్యాప్త సమ్మె విజయవంతం, కార్మికుల సమస్యల పరిష్కారం తదితర విషయాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్లను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. భవన నిర్మాణ సంఘం మండలాధ్యక్షుడు యాదయ్య, కార్యదర్శి సురేందర్, చంద్రమౌళి, పాండు, పర్వతాలు, లక్ష్మణ్, కవిత, హంసమ్మ, యాదమ్మ, గోజి, పద్మ పాల్గొన్నారు.

కర్ణాటక తరహా మైన్స్ పాలసీని అమలుచేయండి



వేం నరేందర్‌రెడ్డితో చర్చిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, స్టోన్ క్రషింగ్ కంపెనీల ప్రతినిధులు

తాండూరు, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): నాపరాతి, అనుమతులు, లీజుల విషయంలో మన రాష్ట్రంలోనూ కర్ణాటక తరహా పాలసీని అమలు చేయాలని ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డిని తాండూరు స్టోన్‌క్రషింగ్ కంపెనీల ప్రతినిధులు కోరారు. మంగళవారం రాత్రి మనోహర్‌రెడ్డితో కలిసి వ్యాపారులు రవూఫ్, ఓంప్రకాశ్, సోమాని, అన్వర్, జుబేర్ పాషా, లాలా.. వేంనరేందర్‌రెడ్డికి తమ సమస్యలపై విన్నవించుకున్నారు. ప్రభుత్వం రాయితీలిస్తేనే పరిశ్రమ మనుగడ ఉంటుందని, పేదలకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయిస్తానని వేం నరేందర్‌రెడ్డి హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు.

ఇంటర్‌లో స్టేట్ టాపర్లు

రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన జిల్లా విద్యార్థులు



నందిని పల్లవి మధుశ్రీ సరిత శృతిలయ కిరణ్‌గౌడ్



సంజనకు మిఠాయి తినిపిస్తున్న తల్లిదండ్రులు

ఆమనగల్లు/శంకర్‌పల్లి/చేవెళ్ల/మంచాల, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మేడిగడ్డ తండాకు చెందిన ఇస్లావత్ పల్లవి ఇంటర్మీడియట్ ద్వితీయసంవత్సరం ఫలితాల్లో సత్తా చాటింది. బైపీసీ లో 995/1000 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించింది. మేడిగడ్డ తండాకు చెందిన ఇస్లావత్ జాను నాయక్, పుష్ప దంపతుల కూతురు ఇస్లావత్ పల్లవి హైదరాబాద్ బీఎన్‌రెడ్డి నగర్‌లోని శ్రీ కృష్ణవేణి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివింది. మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించింది. ఆమె తండ్రి ఇస్లావత్ జానునాయక్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అలాగే ఆమనగల్లుకు చెందిన బోడ మధుశ్రీ ఇంటర్ సెకండియర్ ఎంపీసీలో 1000కి గాను 994 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంక్ సాధించింది. ఆమనగల్లు పట్టణానికి చెందిన పల్లె సరితకు ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో 467/470 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం, శంకర్‌పల్లిలోని శ్రీవివేకానంద జూనియర్ కళాశాలకు చెందిన నందిని ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో (992/1000) మార్కులు సాధించి ఐదో ర్యాంకు సాధించింది. వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం మైతాబ్‌ఖాన్‌గూడ గ్రామానికి చెందిన నందినిని కళాశాల కరస్పాండెంట్ హన్మంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్‌లు ఆమెను అభినందించారు. చేవెళ్ల తెలంగాణ మోడల్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంత్సరం చదువుతున్న ఇ. శృతిలయ 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి మొదటి స్థానం, శ్రీచైతన్య కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థి కిరణ్‌గౌడ్ ఎంపీసీలో 470 మార్కులకు గాను బి. కిరణ్‌గౌడ్ 467 మార్కులు సాధించి రెండవ ర్యాంకు, మంచాల మండలం జాపాల గ్రామానికి చెందిన బకునసంజన ఇంటర్‌లో 994 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు పొంది శభాష్ అనిపించుకుంది.

ప్రౌడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో అశోక్‌కు చోటు



దౌల్తాబాద్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలంలోని యాంకి గ్రామానికి చెందిన చిత్రకారుడు డాక్టర్ సున్నపు అశోక్ మరోమారు ఇండియా ప్రౌడ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకున్నాడు. చిత్రకళ, సూక్ష్మ చిత్రకళలో ఆయన దిట్ట. కళారంగంలో రాణిస్తున్న ఆయన కృషికి గతంలో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు, రివార్డులు అందుకున్నాడు. ఫరీదాబాద్, హర్యానాకు చెందిన ఇండియా ప్రౌడ్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ సీఈవో కపిల్ సాహ్ అశోక్ కళా నైపుణ్యాన్ని పరిశీలించి రికార్డుగా ధ్రువీకరించి సర్టిఫికెట్‌ను ఆన్‌లైన్‌లో అందించినట్లు అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా అశోక్‌ను గ్రామస్తు, తోటి స్నేహితులు అభినందించారు.

ఇంద్రారెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

● మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి



చేవెళ్ల : కౌకుంట్లలోని ఇంద్రారెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న సబితారెడ్డి తదితరులు

చేవెళ్ల/శంషాబాద్‌రూరల్/మంచాల/శంకర్‌పల్లి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఇంద్రారెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని, పట్లోళ్ల కుటుంబానికి రాజకీయ జీవితం ఇచ్చిన చేవెళ్ల ప్రాంత ప్రజలకు తుదిశ్వాస వరకు సేవ చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. దివంగత మాజీ హోంమంత్రి ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్లలో ఇంద్రారెడ్డి సమాధిపై పూలమాలలతో కుటుంబ సభ్యులు కార్తీక్ రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, కోడళ్లు, ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్‌రెడ్డి, డాక్టర్ ఆనంద్, పలువురు నాయకులతో కలిసి సబితారెడ్డి నివాళులర్పించారు. అక్కడికి వచ్చినవారికి అన్నదానం చేశారు. అంతకుముందు చేవెళ్ల మండల కేంద్రంలోని ఇంద్రారెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ కృష్ణారెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్, చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి ఆంజనేయులు, చేవెళ్ల మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, మండలాధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి హన్మంత్‌రెడ్డి, శివప్రసాద్, బి.నర్సింలు, గిరిధర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, చేవెళ్ల, మహేశ్వరం, వికారాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్, శంషాబాద్, తాండూర్ తదితర మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ శంషాబాద్ మండలాధ్యక్షుడు మోహన్‌రావు ఆధ్వర్యంలో పాల్మాకులలో ఇంద్రారెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. కాంగ్రెస్ రాష్ట్ర నేత కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా నేత ముచ్చర్ల వెంకటేష్‌యాదవ్‌లు మంచాల మండలం ఆరుట్లలోని ఇంద్రారెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, జయమ్మ, ఎల్లేష్, బాషయ్య, తదితరులున్నారు. శంకర్‌పల్లిలోని ఇంద్రారెడ్డి విగ్రహానికి కళ్యాణ్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, నారాయణ, మాణిక్‌రెడ్డి, పాపారావు, రాజునాయక్. పాల్గొన్నారు.

షాద్‌నగర్ శాఖ ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గం

షాద్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఎలక్ట్రానిక్ మీడియా షాద్‌నగర్‌శాఖ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హోటల్ ఎన్‌హెచ్-44లో జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా నర్సింహా, ఉపాధ్యక్షుడిగా సలీం, శ్రీనివాస్, శివ, ప్రధాన కార్యదర్శిగా ఫయాజ్, సంయుక్త కార్యదర్శులుగా విష్ణు, రాజు, సాబేర్, కోశాధికారిగా రజాక్‌లు ఎన్నికైనారు. నూతన కార్యవర్గ సభ్యులను టీయూడబ్ల్యూజే నాయకులు గుడుపల్లి శ్రీనివాస్, చెక్కల శ్రీశైలం, రాఘవేందర్‌లు సన్మానించి అభినందించారు.

బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన లక్ష్మీనారాయణ స్వామి ఆలయం



తలకొండపల్లి, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రసిద్ధి గాంచిన తలకొండపల్లి మండలం వెంకటాపురం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 23 నుంచి 25వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయి. దశాబ్దాల చరిత్ర కలిగిన ఆలయంలో సత్యనారాయణ స్వామితో పాటు శివలింగం, ఆంజనేయ స్వామి, ఎల్లమ్మదేవతలు కొలువై ఉన్నారు. ఆలయంలో నిత్యపూజలు, కొనసాగుతాయి. బ్రహ్మోత్సవాల వివరాలను ఆలయ చైర్మన్ తిరుమణి శేఖర్‌గౌడ్, వైస్ చైర్మన్ అంజన్ రెడ్డిలు వివరించారు. విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్ రమేశ్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సునితసుదర్శన్‌రెడ్డి, అర్చకులు కామేశ్వరమూర్తిలు కోరారు.

నవ దంపతులకు చీఫ్‌విప్ ఆశీర్వాదం

తాండూరు రూరల్, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి): సిరిగిరిపేట్‌కు చెందిన తింసాన్‌పల్లి నిర్మల, పప్పి దంపతుల కుమారుడు అరవింద్-శివలీల వివాహం ఈ నెల 20వ తేదీన జరిగింది. కుటుంబీలు ఆహ్వానం మేరకు ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి సోమవారం రాత్రి వారింటికి వెళ్లి నవ దంపతులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ అంబ్రేశ్, నాయకులు నర్సింహులు, శివప్ప, బాలు, రాజు, పురుషోత్తంరావు తదితరులు ఉన్నారు.

లగచర్ల రైతులకు పరిహారం అందజేత



రైతుకు చెక్కును అందజేస్తున్న సబ్ కలెక్టర్

తాండూరు, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల రైతులకు మంగళవారం తాండూరు సబ్‌కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్ రూ.2.49కోట్ల పరిహార చెక్కులను పంపిణీ చేశారు. మల్టీపర్పస్, ఇండస్ట్రియల్ పార్కుకు భూములు కోల్పోయిన 10మంది రైతులకు పరిహారం కింద ఈ చెక్కులను అందజేశారు. వీరందరిదీ కలిసి 12ఎకరాల 19గుంటల భూమి పోయింది. రైతులు పరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ సూచించారు.

పోషకాహారంపై అవగాహన కల్పించాలి



పోషకాహార పదార్థాలను పరిశీలిస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

వికారాబాద్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): పోషణలోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి మంచి ఆహారాన్ని అందించేలా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో ఏప్రిల్ 8 నుంచి 22వరకు నిర్వహించిన పోషణపక్షం ముగింపు ఉత్సవాల్లో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి స్పీకర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. పోషణ పక్షంలో భాగంగా మొదటి వంద రోజుల పిల్లల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలిపారు. పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించేలా జీవనశైలిలో మార్పులు తేవాలన్నారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పించే ఈ కార్యక్రమం ఎంతో తోడ్పడుతుందన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు పోషకాహార పదార్థాలను స్టాళ్లలో ప్రదర్శించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, ఇన్‌చార్జి డీడబ్ల్యూవో జయసుధ, సీడీపీవోలు రజిత, వెంకటేశ్వరమ్మ, కాంతారావు, మెహరున్నీసాబేగం, ప్రవీణ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

సీఎంపై అసత్య ప్రచారం.. వ్యక్తి అరెస్టు

● స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. మరొకరిపై కేసు నమోదు

ఆమనగల్లు/ ధారూరు, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అసత్య ప్రచారం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలానికి చెందిన జంబుల పాండురంగారెడ్డిని కడ్తాల్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కడ్తాల్ సీఐ గంగాధర్ తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన జంబుల పాండురంగారెడ్డి అలియాస్ రంగయ్య అనే వ్యక్తి తన ఫేస్‌బుక్‌లో ఉన్న జైశ్రీరామ్ గ్రూపులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటంపై 'రెస్ట్ ఇన్ పీస్' అని ఉండటం చూసి తన ఫేస్‌బుక్‌లో దానికి చుక్కల్లోకి ఎక్కినాడు చక్కనోడు అనే పాటను కలిపి అప్‌లోడ్ చేశాడు. ఫేస్‌బుక్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటంపై ఆర్ఐపీ అనే అక్షరాలను ఉంచి సోషల్ మీడియాలో పెట్టడంతో పాటు దుష్ప్రచారం చేయడం, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు సృష్టించేలా వ్యవహరించాడని సీఐ తెలిపారు. దీనిపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తలిపారు. పాండురంగారెడ్డిని మంగళవారం కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసినా, అవగాహన లేకుండా ఇతరుల నుంచి వచ్చే వాటిని అప్‌లోడ్ చేసినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. కాగా శాసన సభ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఓ వ్యక్తిపై మంగళవారం ధారూరు పోలీసులు కేసు నమోదు చేశారు. వికారాబాద్ జిల్లా ధారూరు మండల పరిధిలోని చింతకుంట గ్రామానికి చెందిన ఎల్.శ్రీనివాస్ అనే వ్యక్తి ఫోన్‌లో ప్రసాద్‌కుమార్‌ను తీవ్రంగా దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశాడు. ఆ రికార్డును చింతకుంట గ్రామ కాంగ్రెస్ వాట్సాప్ గ్రూపులో పోస్టు చేశాడు. అది వైరల్ కావడంతో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాణిక్యం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. ఎల్.శ్రీనివాస్ స్పీకర్‌ను దూషించి వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేసినట్లు నిర్ధారించినట్లు ఎస్ఐ అనిత తెలిపారు.



గండిపేట చెరువు వద్ద చెత్తాచెదారం

చెరువు చెంతనే.. చెత్తాచెదారం

మొయినాబాద్ రూరల్, ఏప్రిల్22 (ఆంధ్రజ్యోతి): నగరవాసులకు తాగునీటి అవసరాలు తీరుస్తున్న జంటజలాశయాల్లో ఒకటైన గండిపేట చెరువు పక్కనే డంపింగ్ యార్డును తలపించేలా చెత్తాచెదారం పడేస్తున్నారు. దీంతో చెరువు కలుషితమవుతోంది. మండలంలోని హిమాయత్‌నగర్ సమీపంలోని గండిపేట చెరువు వద్ద కొందరు నిత్యం చెత్త వేస్తున్నారు. దాంతో అక్కడికి వచ్చేవారు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. ఇక మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. చెరువు పరిసరాల్లో చెత్త వేయకుండా బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కాంగ్రెస్‌కు బిగ్‌షాక్

● బీఆర్ఎస్‌లో మళ్లీ చేరిన గిరిజన నేత లచ్చానాయక్



మహేశ్వరం : సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న లచ్చానాయక్

కందుకూరు, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఇటీవల బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరిన గిరిజన సంక్షేమ సంఘం మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు ఎస్. లచ్చానాయక్ మంగళవారం మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సమక్షంలో తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలోని పులిమామిడి, పెద్దమ్మతండా, దావుత్‌గూడ తండాలలో లచ్చానాయక్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు జయేందర్‌ముదిరాజ్‌లతో కలిసి నగరంలోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లిన ఆయనకు సబితారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. లచ్చానాయక్ మాట్లాడుతూ పెద్దమ్మతండాకు చెందిన మాజీ ఉపసర్పంచ్ రేఖ్యానాయక్, లక్ష్మణ్‌నాయక్, విజయ్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్‌లతో కలిసి సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరినట్లు ఆయన తెలిపారు. ఎస్. రాజశేఖర్‌రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజునాయక్ పాల్గొన్నారు.

సూర్యప్రతాపం!

(5వ పేజీ తరువాయి)

మోమిన్‌పేట, మర్పల్లి, కోట్‌పల్లి, బంట్వారం మండలాల్లో 42డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మేడ్చల్ జిల్లాలో సోమవారం 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏప్రిల్ లోనే భానుడు భగభగమండుతుండడంతో మే నెలలో ఏంటి పరిస్థితని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది మార్చి మొదటి వారం నుంచి ఎండలు తీవ్రత అధికంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే గత వారం పాటు వాతావరణం చల్లబడి కొన్ని చోట్ల కూడా వర్షాలు కూడా పడ్డాయి. మళ్లీ ఇప్పుడు ఒక్కసారిగా ఎండల తీవ్రత మరింత పెరిగింది. పగలు ఎండలు ఠారెత్తించడంతో పాటు ఉక్కబోత పెరగడంతో జనం అల్లాడుతున్నారు. అయితే సాయంత్రం వేళల్లో నగర శివార్లలో వాతావరణం కాస్తా చల్లబడుతుండడం కొంత ఊరట కలిగిస్తోంది. ఇదిలా ఉంటే రానున్న మూడు రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ మూడు రోజులు పాటు కొన్ని చోట్ల రెండు నుంచి మూడు డిగ్రీల ఈ మేర ఉష్ణోగ్రతలు పెరగవచ్చని అంచనా వేస్తూ అరెంజ్ ఎలర్ట్ జారీ చేసింది.

వికారాబాద్‌లో ఉక్కిరిబిక్కిరి

వికారాబాద్ జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయమే ఎండలు ఉగ్రరూపం దాలుస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి తొమ్మిది గంటలవుతున్నా వేడి తగ్గకపోవడంతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. ప్రచండభానుడు ఉగ్రరూపం దాలుస్తుండడంతో వికారాబాద్ జిల్లాలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఏప్రిల్ నెల ప్రారంభంలోనే 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవగా, మంగళవారం ఏకంగా 42.7 డిగ్రీలకు చేరింది. జిల్లాలో 24 ప్రాంతాల్లో నమోదైన ఉష్ణోగ్రతల్లో 17 చోట్ల 40 డిగ్రీలకు పైగానే నమోదు కావడం గమనార్హం. ఈ సీజన్‌లో తొలిసారిగా మంగళవారం జిల్లాలో తొరమామిడి(నాగారం), దుద్యాలలో 42.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కొడంగల్‌లో 42.6, మోమిన్‌పేట్‌లో 42.5, మర్పల్లిలో 42.4, కోట్‌పల్లిలో 42.2 , బంట్వారంలో 42.0 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ధారూరులో 41.5, తాండూరు ఏఆర్ఎస్ స్టేషన్‌లో 41.5, దోమలో 41.4, నవాబ్‌పేట్‌లో 41.4, తాండూరులో 41.2, యాలాల్‌లో 41.2, దౌల్తాబాద్‌లో 41.2, దావలాపూర్‌లో 41.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మదన్‌పల్లిలో 41.1, బషీరాబాద్‌లో 40.6, కాశీంపూర్‌లో 40.5, వికారాబాద్‌లో 40.4, పెద్ద ఉమ్మెంతాల్‌లో 40.4, మన్నేగూడలో 40.3, పెద్దేముల్‌లో 40.2, పరిగిలో 40.1, మద్గుల్ చిట్టంపల్లిలో 40.1 డిగ్రీలు నమోదయ్యాయి. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. జిల్లాలో నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు ప్రజలను ఓ వైపు ఠారెత్తిస్తుంటే.. రాత్రి వేళ ఉష్ణోగ్రతలు కూడా క్రమంగా పెరుగుతున్నాయి. జిల్లాలో మోమిన్‌పేట్‌లో 35.2 డిగ్రీలు కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కావడం గమనార్హం.



వరంగల్ సభను విజయవంతం చేద్దాం



కడ్తాల్ : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కడ్తాల, ఏపిల్ 22(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు బీఆర్ఎస్ శ్రేణులు దండులా కదలాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ పిలుపునిచ్చారు. కడ్తాల మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కంబాల పరమేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి సభకు పెద్దఎత్తున జనసమీకరణ చేస్తున్నట్లు జైపాల్ యాదవ్ చెప్పారు. డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, ఆనంద్, కడారి రామకృష్ణ, చంద్రమౌళి, శ్రీను, మహేశ్ పాల్గొన్నారు.

చేవెళ్ల: బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఉమ్మడి జిల్లా డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మండలాధ్యక్షుడు ప్రభాకర్, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, సీనియర్ నాయ

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులకు... ఉత్తమ మార్కులు

● ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల్లో ప్రతిభ


కీర్తి, బైపీసీ-994


ఆకాశ్, సీఈసీ-931


అఫ్షా తరన్నుమ్, మైనార్టీ వెల్ఫేర్ కాలేజి , బైపీసీ-907


ఫాతిమా, బైపీసీ-987


హర్షితరెడ్డి, ఎంపీసీ-984


జి.కార్తీక ఎంబైపీసీ-991


సి.వర్ష, ఎంపీసీ1-464


నవ్య ప్రణతి ఎంపీసీ-992


అఫియా మెహజాబీన్ బైపీసీ-990


నందిని, టీజీ మోడల్ స్కూల్, ఎంపీసీ-968


విజయాంకిత సీఈసీ-988


కె.అశ్విని బైపీసీ-959


యాస్మిన్ సీఈసీ-957

వికారాబాద్, ఏప్రిల్22(ఆంధ్రజ్యోతి):వికారాబాద్‌లోని ఏసీఆర్ భృంగి జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని కాలేజి కార్యదర్శి ప్రమీలచంద్రశేఖర్ తెలిపారు. ఫస్టియర్ ఎంపీసీలో దీపిక 468 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిందన్నారు. సెకండియర్ ఎంపీసీలో ఇందు 987, బైపీసీలో కీర్తి 994 మార్కులు సాధించారు. వికాస్ కాలేజీ విద్యార్థి ఆకాశ్ సీఈసీలో 931 మార్కులు సాధించాడు. గౌతమి కాలేజీ విద్యార్థులు సెకండియర్ ఎంపీసీలో శ్రుతికరెడ్డి 989, బైపీసీలో ఆయేషా ఫాతిమా 981, సీఈసీలో హర్షియా సుల్తానా 948, ఫస్టియర్ ఎంపీసీ మల్లేశ్ 455, బైపీసీ వైశాలి 421, ముస్కాన్‌బేగం సీఈసీ 462, హష్మా ఎంఈసీ 443 మార్కులు సాధించారు. శివారెడ్డిపేటలో గల తెలంగాణ బాలికల మైనార్టీ కళాశాల విద్యార్థిని అఫ్షా తరన్నుమ్ బైపీసీలో 907 మార్కులు సాధించింది. వికారాబాద్‌లోని సిద్దార్థ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో కొత్తపేట నవ్యప్రణతి 992, ముజమ్మిల్ 984 మార్కులు వచ్చాయి. బైపీసీలో అఫియా మెహజబీన్ 990, అఫియా ఫాతీమా 987 మార్కులు సాధించారు. సీఈసీలో సబా యాస్మిన్ 957, సమీద్ ఖాన్ ఫిరోజ్ 954, ఎంఈసీలో గట్టుపల్లి హారిక 966మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో సీహెచ్.స్పందన 467, జూలకంటి శ్రీసాయికీర్తనకు 466, శ్రీనిధి 466, అబ్దుల్ రెహాన్ 466 మార్కులు సాధించారు. బైపీసీలో గూడెం అక్షిత 435, అలీనా ఆయేషా 433, సీఈసీలో ఆజ్మా జుబిన్ 485, జి.ప్రణతి 479, యు.సౌజన్య 469, ఎంఈసీలో కె.నిహారిక 450 మార్కులు పొందారు. వికారాబాద్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. ఫస్టియర్‌లో 196 మంది పరీక్షలు రాయగా 103 మంది పాసయ్యారు. సెకండియర్‌లో 150 మంది పరీక్షలు రాయగా 106 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు తెలిపారు.

ఘట్‌కేసర్ రూరల్: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, అవుశాపూర్ శ్రీచైతన్య విద్యార్థులు సత్తాచాటారు. సూర్యపేట్ జిల్లా పసనూర్‌నకు చెందిన రైతు మామిడి శ్రీనివాస్ కుమారుడు ప్రక్షాల్ ఫస్టియర్ ఎంపీసీలో 467, నర్సంపేటకు చెందిన బి.లోకేశ్ 466మార్కులు సాధించారు.

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్‌లో రిషి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో సత్తా చాటారు. సెకండియర్‌లో బి.సింధు, ఎంపీసీ-987, ఫాతిమా బైపీసీ-987, హర్షితరెడ్డి ఎంపీసీ-984 మార్కులు సాధించారు. ఫస్టియర్‌లో దీక్షిత ఎంఈసీ-492, నాజియా ఎంపీసీ-461, హారిక బైపీసీ-432మార్కులు సాధించారు.

యాలాల: ఇంటర్ ఫలితాల్లో యాలాల మండల విద్యార్థులు ప్రతిభ చూపారు. కోకట్‌లోని వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీలో 74మంది విద్యార్థులకు 67 మంది పాసయ్యారు. ఫస్టియర్‌లో ఎం.శ్రీలత బైపీసీ-436, మాధురి ఎంపీసీ-457, యు.ఉషశ్రీ సీఈసీ-436, శిరీష ఎంపీహెచ్‌డబ్ల్యూ-477 మార్కులు సాధించారు. సెకండియర్‌లో పి.నందిని ఎంపీసీ-974, వై.నిఖిత బైపీసీ-987 మార్కులు సాధించి భేష్ అన్పించుకున్నారు.

కులకచర్ల: ఇంటర్ ఫలితాల్లో వివేకానంద కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. సెకండియర్‌లో రామేశ్వరి 988, నిఖిత 985, స్వాతి914 మార్కులు, ఫస్టియర్‌లో శ్రావణి 431, సునీత 420 మార్కులు సాధించారు.

పరిగి: ఇంటర్ ఫలితాల్లో పరిగి ప్రభుత్వ కళాశాల విద్యార్థులు 73శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 106 మందికి 78 పాసయ్యారు. గ్లోబల్ కాలేజీలో బి.సాయితన్మయి బైపీసీ-994, జి.కార్తీక ఎంపీసీ-991 మార్కులు సాధించారు. ఫస్టియర్‌లో ఎంపీసీ-464, కృష్ణలోహిత్ బైపీసీ- 464, జి.శ్రుతికృష్ణ బైపీసీ-437/440, ఎ.నిహారిక బైపీసీ-436, హర్షియాబేగం 456 మార్కులు సాధించారు. విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

పూడూరు: పూడూరు మండల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. మోడల్ స్కూల్ విద్యార్థులు నవీన ఎంపీసీ-948, ఎం.అక్షయ బైపీసీ-902, కల్పన సీఈసీ-933 సాధించారు. ఫస్టియర్‌లో యామిని ఎంపీసీ-435, కావ్య బైపీసీ-394, అయేషా సీఈసీ-464 మార్కులు సాధించించారు.

కీసర: కీసరలోని శ్రద్ధ కాలేజీ విద్యార్థిని శ్రుతి బైపీసీలో 990మార్కులతో రాష్ట్ర ర్యాంక్ సాధించింది. శ్రుతిని యాజమాన్యం అభినందించింది.

కొడంగల్/మోమిన్‌పేట్/నవాబుపేట: ఇంటర్ ఫలితాల్లో కొడంగల్, మోమిన్‌పేట్, నవాబుపేట ప్రభుత్వ కాలేజీల విద్యార్థులు సత్తా చాటారు. అత్యధిక మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు.

మేడ్చల్ టౌన్: మేడ్చల్ పట్టణ కిష్టాపూర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు ఉత్తమ మార్కులు సాధించారు. 100శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో ఎం.శ్రుతి ఎంఈసీ-987, జి.సౌమ్య సీఈసీ-983, ఫస్టియర్‌లో శోభారాణి సీఈసీ-494, బి.నేహా ఎంఈసీ-488 మార్కులు సాధించారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ లలిత అభినందించారు.

తాండూరు: ఇంటర్ ఫలితాల్లో తాండూరు ప్రాంత అమ్మాయిలు సత్తా చాటారు. టీజీ రెసిడెన్షియల్ బాలికల కాలేజ్ ఫస్టియర్ విద్యార్థిని సి.దీక్షిత ఎంపీసీలో 467, జి.స్పందన 467, జోగి భార్గవి బైపీసీలో 438, సెకండియర్‌లో ఎ.అక్షిత ఎంపీసీలో 989, బి.మమత బైపీసీ-992, సాధించారు. భార్గవి స్టేట్ ర్యాంకు సాధించింది. భాష్యం కళాశాల ఫస్టియర్ విద్యార్థిని ఎం.రుచితారెడ్డి ఎంపీసీ-467 మార్కులు సాధించింది.

తాండూరు రూరల్: ఐనెల్లిలోని కస్తూర్బా, జినుగుర్తి మోడల్ జూనియర్ కాలేజీ విద్యార్థులు మార్కుల్లో సత్తాచాటారు. కస్తూర్బా పాఠశాల బాలికలు ఫస్టియర్లో 61 శాతం, సెకండియర్‌లో 71శాతం పాసయ్యారు. తాండూరు కేజీబీవీ విద్యార్థిని ఎ.స్వప్న ఎంపీసీ1-446, బి.కీర్తిప్రియ 421మార్కులు సాధించారు. మోడల్ స్కూల్ విద్యార్థిని ఇ.పూజ 440, ఎం.హర్షిణి 400, ఎన్.హారిక 391, బి.నంది బైపీసీ1-429, సంధ్య 424, జి.శైలజ సీఈసీ-472, ఆర్.నవనీత-422 మార్కులు సాధించారు. కేజీబీవీ విద్యార్థినులు బి.దీపిక బైపీసీ-928, నీలాబాయి 914, కె.భార్కవి, ఎంపీసీ-849, జె.సంగీత 847 మార్కులు సాధించారు. తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ కాలేజీ విద్యార్థినులు ఎం.నందిని ఎంపీసీ-968, బి.బిందు ఎంపీసీ-968, పి.పావని 933, ఎం.సోని బైపీసీ-935, బి.శివాని 929, కె.నిహారిక బైపీసీ-927, కె.భార్గవి సీఈసీ-841, శ్రీజ 840, సంతోష 835, విజయాంకిత 988 మార్కులు సాధించారు.

దోమ: దోమ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. మొదటి సంవత్సరంలో 49మంది, ద్వితీయ సంవత్సరంలో 45 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ గ్రూపు ద్వితీయ సంవత్సరంలో అనిల్ 942 మార్కులు, బైపీసీలో సిద్ధార్థ 881, సీఈసీలో నాగలక్ష్మి 802, హెచ్‌ఈసీలో మహ్మద్ జునైద్ 904 మార్కులు సాధించారు. నిషాద్‌బేగం 857, ఆదిత్య 849, నందిని 845, అరుణ 841, జరీన్‌బేగం 791, నరేశ్ 895, ప్రవీణ్ 788మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో అనూష 453, బైపీసీలో వైష్ణవి 404, సీఈసీలో కౌసల్య, రవితేజ 442, హెచ్‌ఈసీలో శిరీష 436 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించారు. వీరితో పాటు అనూష 441, మౌనిక 421, శివనీల 377, గాయత్రి 361, నవీన్‌కుమార్ 409, శివనీల 402, కార్తీక్ 390, నరేశ్ 375 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.

పెద్దేముల్:మండలంలోని కస్తూర్బా కళాశాల, తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ కళాశాలల్లో ఫలితాలు బాగున్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫలితాల్లో వెనకబడింది. కందనెల్లిలో గురుకులంలో ఎంపీసీ మొదటి సంవత్సర విద్యార్థులు 100శాతం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 88.57 శాతం మంది పాసయ్యారు. కేజీబీవీలో సీఈసీ మొదటి సంవత్సరం 83.33 శాతం, ద్వితీయ సంవత్సరంలో 92.85శాతం, ఎంపీహెచ్‌డబ్ల్యు ఫస్టియర్‌లో 96.66శాతం, సెకండియర్‌లో 100 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌లో 24శాతం, సెకండియర్‌లో 42శాతం మంది చొప్పున పాసయ్యారు.


స్పందన, ఎంపీసీ1-467

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

దోమ, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని ఎంఈవో వెంకట్ అన్నారు. బడిబాటలో భాగంగా మంగళవారం దిర్సంపల్లి, ఐలాబాద్ తండా, గోవింద్‌బుధ్యతండా, బట్లచందారం గ్రామాల్లో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్‌కు ధీటుగా విద్యాబోధన ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని వివరిం చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేశవులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి అడ్డున్న స్తంభాలను తొలగించాలి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి):ఘట్‌కేసర్‌లోని రైల్వే వంతెన నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ లైన్లను వెంటనే తొలగించి, రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం విద్యుత్ ఏడీ విజయ్‌కుమార్‌రెడ్డితో నాయకులు చర్చించారు. ఏళ్ల తరబడి విద్యుత్ స్తంభాలను తొలగించక వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని వివరించారు. అధికారుల సహకారం అవసరమని చెప్పడంతో వెంటనే మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడారు. సహకారం అందించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. బ్రిడ్జి నిర్మాణంలో అడ్డుగా ఉన్న స్తంభాలను తొలగిస్తామని ఏడీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, నగేష్, రాంచందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

మర్పల్లి, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మర్పల్లి ఎస్సై సురేశ్, సీడీపీవో ప్రవీణ అన్నారు. మంగళవారం మర్పల్లి, బంటారం, కోటపల్లి మండలాలకు చెందిన ఆశా వర్కర్‌లు, అంగన్‌వాడీ టీచర్‌లు, వైద్యసిబ్బంది కల్కోడ రైతు వేదికలో పోషణ వారోత్సవాలను నిర్వహించారు. చిరుధాన్యాలు, ఆకు కూరలు, పోషకాహార పదార్థాలను ప్రదర్శించారు. అంగన్‌వాడీ టీచర్‌లు గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరభ్యాసం చేయించారు. కార్యక్రమంలో వైద్యాధికారి మానస వర్ష, అధికారులు, వైద్య సిబ్బంది అమ్రేశ్వరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు రిజ్వానా, పుష్పలత, ధనలక్ష్మి, టీచర్‌లు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.


కల్కోడలో చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న ఎస్సై సురేశ్

మండల మహిళా సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక

బషీరాబాద్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): మండల మహిళా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. బషీరాబాద్‌లోని మహిళా సమాఖ్య భవనంలో 16వ మహాసభ సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా డీపీఎం వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య నూతన అధ్యక్షురాలిగా జానకి, కార్యదర్శి సంపూర్ణ, కోశాధికారి స్వాతి, సభ్యులుగా పలువురిని డీపీఎం, ఏపీఎం సమక్షంలో ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఎం పద్మారావు, ఎస్ఎన్ మేనేజర్ లక్ష్మీనారాయణ, సీసీలు రాములు, కవిత, భీమ్యానాయక్, సేవ్యా, కృష్ణయ్య, నర్సమ్మ, సుల్తానా, సచిన్‌సింగ్, ఉదయకుమారి, సరళ పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై నాయకులతో సమావేశం

కొడంగల్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఓటరు నమోదుపై తహసీల్దార్ విజయ్‌కుమార్ రాజకీయ నాయకుల తో సమావేశం నిర్వహించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి రాజకీయ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఓటరు నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులు, మృతి చెందిన వారి పేర్ల తొలగింపుపై చర్చించారు. 18సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు సహకరించాలని కోరారు. పోలింగ్ బూత్‌ల వారీగా బీఎల్ఏలను నియమించుకోవాలని సూచించారు. వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు

మోదీ పాలనలో ఇబ్బందులెదుర్కొంటున్న ప్రజలు


లెనిన్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు

వికారాబాద్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ పాలనలో దేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి వై.మహేందర్ అన్నారు. మంగళారం గెస్ట్‌హౌస్‌లో మార్క్సిస్టు కామ్రేడ్ లెనిన్ జయంతి, సీపీఎంఎల్ న్యూ డెమొక్రసీ 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి గీత,మల్లేశం,రాములు, శ్రీనివాస్, రాజేష్, శ్రీకాంత్, అశోక్, శివన్న, ప్రభావతి, వరమ్మ, మహేందర్ పాల్గొన్నారు.

నీటి సమస్యలపై దృష్టి సారించాలి

బషీరాబాద్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): నీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని పత్యేకాధికారి, తహసీల్దార్ వై.వెంకటేశ్ సచించారు. మంగళవారం మైల్వార్ పంచాయతీ గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ సభలో స్ట్రీట్ లైట్లు, మురుగు కాల్వల నిర్వహణ వంటి పలు సమస్యలపై చర్చిస్తూ పలు తీర్మాణాలు చేశారు. అనంతరం ఆయన మట్లాడుతూ గ్రామాభివృద్ధికి అందరూ సహకారిస్తేనే సాధ్యమవుతుందన్నారు. ఇళ్ల పరిసరాలు, అంతర్గత రోడ్లపై మురుగునీటిని వదలకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. వేసవి దృష్ట్యా నీటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, నల్లాల వద్ద నీటిని వృథా చేయొద్దన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింహగౌడ్, కాంగ్రెస్ నాయకులు బిచ్చిరెడ్డి, శ్రీహరి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

బాలికలు భళా!

(5వ పేజీ తరువాయి)

కాగా, వారిలో 2,281 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 73.32శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 59.73 శాతం ఉత్తీర్ణత నమోదు చేసుకున్నారు. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 6,418 మంది విద్యార్థులు హాజరవగా, వారిలో 3,820 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ పరీక్షలకు 2,943 మంది బాలురు హాజరవగా, వారిలో 1,494 మంది ఉత్తీర్ణత సాధించగా, బాలికలు 3,475 మంది హాజరు కాగా, వారిలో 2,326 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం పరీక్షల్లో బాలికలు 66.94 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 50.76 శాతం ఉత్తీర్ణత నమోదు చేసుకున్నారు.

ప్రైవేట్ విద్యార్థులు 25.87 శాతం ఉత్తీర్ణత

ఒకేషనల్ పరీక్షా ఫలితాల్లోనూ అమ్మాయిలు మరోసారి అదుర్స్ అనిపించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు ప్రైవేట్, ప్రభుత్వ కళాశాలలకు సంబంధించి 1,200 మంది విద్యార్థులు హాజరవగా, వారిలో 869 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ పరీక్షల్లో 72.42 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసుకున్నారు. ఈ పరీక్షలకు 435 మంది బాలురు హాజరవగా, వారిలో 214 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 762 మంది హాజరు కాగా, వారిలో 655 మంది ఉతీర్ణులయ్యారు. బాలురు 48.86శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలికలు 85.96 శాతం ఉత్తీర్ణత నమోదు చేసుకున్నారు. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 1,496 మంది విద్యార్థులు హాజరైతే వారిలో 1,032 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ పరీక్షలకు బాలురు 548 మంది హాజరు కాగా, వారిలో 278 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 948 మంది హాజరు కాగా, వారిలో 754 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 50.73 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలికలు 68.98 శాతం ఉత్తీర్ణత నమోదు చేసుకున్నారు. ఇదిలా ఉంటే, ప్రైవేట్ అభ్యర్థుల విభాగంలో ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 1,558 మంది మంది అభ్యర్థులు హాజరు కాగా, వారిలో 403 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. బాలురు 955 మంది పరీక్షకు హాజరవగా, 209 మంది, బాలికలు 603 మంది పరీక్ష రాయగా, 194 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేట్ విద్యార్థులు 25.87 శాతం ఉత్తీర్ణత సాధించగా, వారిలో బాలురు 21.88 శాతం, బాలికలు 32.17 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విభాగంలో 175 మంది పరీక్షకు హాజరు కాగా, వారిలో 81 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 125 మందికి 56 ఉత్తీర్ణులు కాగా, బాలికలు 50 మందికి 25 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేట్‌గా ఒకేషనల్ పరీక్షలు రాసిన విద్యార్థులు 46.29 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 44.8 శాతం, బాలికలు 50 శాతం ఉత్తీర్ణత సాధించారు.

గతేడాది కంటే మెరుగైన ఫలితాలు

గతేడాది ఒకేషనల్ విభాగంలో ద్వితీయ సంవత్సరంలో 67.55 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 14వ స్థానంలో నిలువగా, ఈ ఏడాది 72.42 శాతం ఉత్తీర్ణతతో 17 స్థానంలో నిలిచింది. గత ఏడాది ప్రథమ సంవత్సరంలో 52.85 శాతం ఉత్తీర్ణతతో 17వ స్థానంలో నిలువగా, ఈ ఏడాది 68.98 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచింది.

రెండో స్థానంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

ఇంటర్ ఫలితాల్లో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ద్వితీయ సంవత్సరంలో 77.54శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచింది. ఇంటర్ మొదటి సంవత్సరంలో బాలురు 36,502 మంది పరీక్షకు హాజరు కాగా 26,842 మంది 73.54 శాతం, బాలికలు 30,764 మంది పరీక్షకు హాజరు కాగా 25,348మంది 82.40 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా 67,266 మంది బాలబాలికలు పరీక్షకు హాజరు కాగా 52,190 మంది 77.59శాతం ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరంలో 33,193 మంది బాలురకు 24,748 మంది 74.56 శాతం, 28,312 మంది బాలికలకు గాను 23,274 మంది 82.21 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా 61,505 మంది విద్యార్థులకు గాను 48,022 మంది 78.07 శాతం ఉత్తీర్ణత సాధించారు.

మొత్తంగా 1,01,729 మంది ఉత్తీర్ణత

ఇంటర్ మొదటి, ద్వితీయ ఫలితాల్లో మొత్తంగా 70,986 మంది బాలురు పరీక్షకు హాజరు కాగా 52,204 మంది 73.54 శాతంతో, 60,203 మంది బాలికలు పరీక్షకు హాజరు కాగా 49,525 మంది 82.26 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 1,31,189 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 1,01,729 మంది 77.54 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి


కులకచర్ల:కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

కులకచర్ల, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ధాన్యం మద్దతు ధర కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.ఆంజనేయులు, బ్లాక్-2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్ అన్నారు. మంగళవారం తిరుమలాపూర్, ఇప్పాయిపల్లి, రాంపూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో బక్కారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్‌కుమారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య, వెంకటయ్యగౌడ్, ఆనందం, ప్రకాశ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సాయిలు, చెన్నయ్య, వార్ల రాంచంద్రయ్య, ఉమాశంకర్, నర్సిములు పాల్గొన్నారు.

దౌల్తాబాద్: కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, పద్మారెడ్డి అన్నారు. దౌల్తాబాద్‌లోని నందారంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డైరెక్టర్‌లు నర్సిములు, మాధవరెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు నర్సమ్మ, పలువురు రైతులు పాల్గొన్నారు.

దోమ: మండల కేంద్రంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.


నందారంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు


దోమలో కొనుగోలు కేంద్రం ప్రారంభం...

పేదల మనిషి.. దివంగత ఇంద్రారెడ్డి

తాండూరురూరల్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోటబాస్పల్లిలో ఆంధ్రప్రదేశ్ మాజీ హోం మంత్రి దివంగత పి.ఇంద్రారెడ్డి 25వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం సిటి కేబుల్ ఎండీ, ఇంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గోటిగ నర్సింహారెడ్డి(బాబు) ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. ఇంద్రారెడ్డి హోం మంత్రిగా ఉన్న సమయంలో, అలాగే 1985లో కార్మిక శాఖ మంత్రిగా పనిచేస్తున్న సమయంలో తాండూరు ప్రాంతానికి ఒక గుర్తింపు తె చ్చిన మహనీయుడన్నారు. ఈ ప్రాంతంలో నాపరాతి గనుల్లో పనిచేసే పే దలు, కూలీల కోసం పెట్టుబడిదారుల చేతుల్లో ఉన్న నాపరాతి గనులను పేదలకు తవ్వుకునే అవకాశం కల్పించి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి న వ్యక్తి అన్నారు. ఇంద్రారెడ్డి ఆశయ సాధన కోసం తన వంతు కృషి చేస్తామన్నారు. కోటబాస్పల్లి సర్వే నంబర్-116, మల్కాపూర్‌లోని సర్వే నంబర్-15లో 338ఎకరాల భూమిని కార్మికుల కోసం ధారాదత్తం చేసిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో గొటిగ రాజశేఖర్‌రెడ్డి, పీఆర్టీయూ నాయకులు నాగప్ప, విజయసారథి, శ్రీనివాస్, బీవీ.రెడ్డి, గ్రామ యువకులు బురానుద్దీన్, విఘ్నేష్, తాండూరు మండల యూత్ ప్రెసిడెంట్ కుర్వ రాజు, కొండం రవి, నర్సింహులు, బాల్‌రాజ్, సాయన్న, సురేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నర్సింహారెడ్డి

క్రైం కార్నర్

అధిక వడ్డీ ఆశజూపి కుచ్చుటోపి ..

● లబోదిబోమంటున్న బాధితులు

కీసర రూరల్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): అధిక వడ్డీ ఆశచూపి ఆన్‌లైన్ కంపనీ పేరుతో డిపాజిట్లు సేకరించిన నిర్వాహకులు జండా ఎత్తేసిన ఘటన మంగళవారం కీసరలో జరిగింది. కీసర ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. కీసరలో నివసిస్తున్న నాగుల నర్సింహస్వామి, కరీంనగర్‌కు చెందిన గట్టు స్వామితో కలిసి దమ్మాయిగూడలోని పద్మశాలి కాలనీలో 'లెకా బిట్‌కాయిన్ స్కీమ్' పేరిట ఆన్‌లైన్ వెబ్‌సైట్ కార్యాలయం ఏర్పాటు చేశారు. రూ.10వేలు పెట్టుబడిపెడితే ఏడాదికి రూ.30వేలు లాభం వస్తుందని ఆశ చూపి ఒక్కొక్కరి నుంచి రూ.10వేల నుంచి రూ.30వేలు సేకరించారు. దమ్మాయిగూడలో దాదాపు 3కోట్ల వరకు, కీసరకు చెందిన శ్రీరంగం నుంచి రూ.11లక్షలు సేకరించారు. నిర్వాహకులు మంగళవారం వెబ్‌సైట్ ఎత్తేశారు. దీంతో డిపాజిటర్లు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రిలయన్స్ మార్ట్‌కు రూ.10వేల జరిమానా

వికారాబాద్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): వికారాబాద్ రిలయన్స్ మార్ట్‌లో మునిసిపల్ అధికారులు తనిఖీలు చేశారు. సోమవారం రాత్రి కాలం చెల్లిన ఆహారపదార్థాలు విక్రయించారని బాధితుల ఫిర్యాదుతో మంగళారం స్టోర్‌ను పరిశీలించారు. నిబంధనలు పాటించడం లేదని రూ.10వేల జరిమానా విధించారు. ఇదే తీరు కన్పిస్తే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.

విద్యుత్ సిబ్బందిపై దాడిచేసిన వ్యక్తి రిమాండ్

ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): విద్యుత్ బిల్లు చెల్లించాలని అడిగిన సిబ్బందిపై దాడిచేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసిన రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ నర్సింహ తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ సబ్‌స్టేషన్‌లో పనిచేసే సిబ్బంది గుగులోత్ వినోద్‌కుమార్, అతడి సహచరుడు పవన్‌కల్యాణ్‌లు 2025 జనవరి 31న ఘట్‌కేసర్‌లో ఉండే మదగోని గోపాలకృష్ణ ఇంటికి వచ్చి కరెంట్ బిల్లు కట్టాలని అడిగారు. దీంతో గోపాలకృష్ణ కరెంటు బిల్లుచెల్లించకుండా, మళ్లీ ఇంటికొస్తే చంపేస్తానని బెదిరించాడు. పవన్ వీడియో తీస్తుండగా అతడి ఫోన్‌ను ధ్వంసం చేశాడు. బాధితులు ఫిర్యాదుతో గోపాలకృష్ణను అరెస్ట్ చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ తెలిపారు.

ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం


పూజల్లో పాల్గొన్న ముద్దప్ప దేశ్ముఖ్, నాయకులు

కొడంగల్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరూ దైవచింతన అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్, ప్యాక్స్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్తా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారంప్రశాంత్ అన్నారు. మండలంలోని అన్నారంలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం వార్షికోత్సవాన్ని నిర్వహించారు. పల్లకీసేవ, అభిషేకం, హోమపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనితపకీరప్ప, ప్రహ్లాద్‌రెడ్డి, దీపక్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, హనుమంతు, నాగేశ్, రాములు, నర్సిములు, సాయిలు, రవి, చెన్నప్ప పాల్గొన్నారు.

యాలాల బాలుర పాఠశాల యాన్యువల్ డే



యాలాల, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు బోధన, క్రమశిక్షణ అలవర్చుకోవాలని మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధిస్తున్నారని శ్రీనివాస్ అన్నారు. ఎంఈవో రమేష్, రిటైర్డ్ టీచర్ సుధాకర్‌రెడ్డి, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాములు, రమాదేవి, రవీందర్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరండి

కులకచర్ల, ఏప్రిల్ 22(ఆంధ్రజ్యోతి): ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులు తరలిరావాలని మాజీ ఎంపీటీసీ కృష్ణయ్యగౌడ్, బలిజ రాజు, రాజప్ప పిలుపునిచ్చారు. మంగళవారం కులకచర్లలో సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు లక్ష్మయ్య, రాములు, రాములుగౌడ్, అంజిలయ్యగౌడ్, వెంకటయ్య, శ్రీశైలం, సంజీవులుగౌడ్, రఘు, నందు, రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు